A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



సంచిక :01 సంపుటి : 117 మంగళవారం నవంబర్ 14- 2023 పేజీలు 4. వేల :4 /


# టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రిలీజ్‌కు సిద్ధం.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 13: 2024లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కసరత్తు చేస్తోంది.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి రకరకాల పథకాలను ప్రకటిస్తోంది. సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. 2024లో విజయకేతనం ఎగరవేయడానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలూ ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారు. ఈ తరుణంలో లోకేష్ పాదయాత్ర తో రంగంలోకి దిగారు. లోకేష్ పాదయాత్రకు ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది. అదే సమయంలో చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసు లో అరెస్టు అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరణామాల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. రెండు పార్టీల మధ్య సీట్ల సమన్వయానికి కో ఆర్డికేషన్ కమిటీలు ఏర్పాటు చేసుకున్నాయి. జనసేన-టీడీపీల ఉమ్మడి మేనిఫెస్టోని ప్రకటించనున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో కీలక అంశాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. అమ్మ ఒడికి బదులుగా తల్లికి వందనం పథకాన్ని తేబోతున్నట్లు తెలిసింది. అమ్మ ఒడి పథకంలో ఒక బిడ్డకు మాత్రమే ప్రయోజనం వర్తిస్తే, తల్లికి వందనం మాత్రం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే, అందరికి లబ్ధిచేకూర్చేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వైయస్సార్ చేయూతలో భాగంగా 45 ఏళ్ల వయసు దాటిన మహిళలకు రూ.18,000ను ప్రభుత్వం ఇస్తోంది. టీడీపీ-జనసేన కూటమి 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకూ నెలకు రూ.1500 ఇస్తానని హామీ ఇవ్వనుంది. రైతులకు ప్రస్తుతం ప్రభుత్వం ఏడాదికి అందిస్తున్న రూ.13,500 అందిస్తోంది. ఇందులో కేంద్రం ఆరు వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.7,500 ఇస్తున్నాయి. టిడిపి-జనసేన రూ.15,000 ఇస్తామని చెప్పింది. దానికి తోడు మహిళలకు ఉచిత బస్సు,



ఏడాదికి మూడు సిలిండర్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇంటింటికీ కుళాయిలు, బీసీ రక్షణ చట్టం వంటివి మేనిఫెస్టోలో చేర్చినట్లు తెలుస్తోంది. టిడిపి మేనిఫెస్టోపై కర్ణాటక ప్రభావం పడిందని కొందరు నేతలు భావిస్తున్నారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇలాంటి హామీలను ఇచ్చి ప్రజలను ఆకట్టుకుంది. దాన్ని ఆసరాగా చేసుకుని టిడిపి కూడా కర్ణాటక మాదిరిగా మేనిఫెస్టోను రూపొందించి ఉండొచ్చని రాయకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టిడిపి - జనసేన 2024 ఎన్నికలకు కలిసి పోటి చేస్తున్నాయి.

ఈ ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధమన్న పవన్

వైసీపీ ప్రభుత్వాన్ని కిందకు దించటమే జనసేన లక్ష్యమని, ఎన్నికల తర్వాత టీడీపీ-జనసేన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని పవన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధమని జగన్ అంటున్నారని.. కురుక్షేత్ర యుద్ధంలో మేం పాండవులం.. జగన్ సేన కౌరవులని పవన్ కల్యాణ్ విమర్శించారు. జగన్ ఓటమి ఖాయం, మేం అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. డబ్బుకు అమ్ముడుపోయానని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని, తనకు డబ్బుమీద, నేలమీద ఎప్పుడూ కోరిక లేదని స్పష్టం చేశారు. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఓటు చీలకూడదని పొత్తు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తనకు తన పార్టీ కంటే ఈ రాష్ట్రం ముఖ్యమని పవన్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పదవి కోసం తాను వెంపర్లాడనని పవన్ వెల్లడించారు.




## శ్రీశైలం వెళ్లేవారికి ముఖ్య గమనిక.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 13: శ్రీశైలంలో రేపటి నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 12 వరకు కొనసాగుతాయి. రద్దీ రోజుల్లో గర్భాలయ, సామూహిక అభిషేకాలను రద్దు చేసినట్లు దేవస్థానం వెల్లడించింది. శని, ఆది, సోమవారాలతోపాటు సెలవు రోజుల్లో స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు విడతలుగా స్పర్శ దర్శనాలను ఏర్పాటు చేశారు. **మిగతాది 2లో...**

## జగన్‌ను కొట్టాలంటే అస్త్రమిదే.

**కాపు సంఘం నేత చేగొండి హరి రామ జోగయ్య.**



ఆంధ్ర ప్రగతి పాలకొల్లు నవంబర్ 13: ఏపీలో వైసీపీకి వ్యతిరేకంగా విపక్షాలు ఏకవుతున్న వేళ వారికి కాపు నేత హరిరామజోగయ్య కీలక అస్త్రం అందించారు. రూ.75 వేల కోట్ల ఖర్చయ్యే 47 పథకాలతో పీపుల్స్ మ్యానిఫెస్టోను ఇవాళ ఆయన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో విడుదల చేసారు. కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు, మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య ప్రెస్ మీట్ నిర్వహించి ఈ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. టీడీపీ-జనసేన ఈ అస్త్రం అందుకుంటే జగన్ ను గద్దె దింపొచ్చని ఆయన సూచించారు. **మిగతాది 2లో...**

## జనసేన

# ప్రభుత్వ స్కాముల గుట్టు వరుసగా బయటపెట్టనున్న జనసేన..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 13:

ఏపీ ప్రభుత్వం ప్రతి స్కీములోనూ దారుణమైన స్కామ్‌లకు పాల్పడుతోంది. బైజూస్, ఐబీ పేరుతో విద్యా వ్యవస్థలో జరిగిన అవినీతిని జనసేన బయట పెట్టింది. పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని దోపిడీ చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారని నాదెడండ్ల మనోహర్ బయట పెట్టారు. తర్వాత జగన్ రెడ్డి పాపాల వెల్లువ అంటూ%శా% లక్,ల గెదెల్ని కొన్నట్లుగా చూపించి దాదాపుగా మూడు వేల కోట్లు కొట్టేసిన వైనం కూడా వెలుగులోకి తెచ్చారు. దీన్ని సమర్థించుకోవడానికి వైసీపీ దగ్గర ఆన్సర్ లేదు. దీంతో ప్రభుత్వం చిక్కుల్లో పడింది. ఈ ప్రభుత్వం ప్రతి విషయంలోనూ అవినీతికి పాల్పడిందని.. తమ దగ్గర పూర్తి సమాచారం ఉందని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. పధ్నాలుగో తేదీ నుంచి ఒక్కో స్కాం గురించి బయటపెడతామని ప్రకటించారు. స్కాం అంటే ఆరోపణలు చేయడం కాదు. పూర్తి స్థాయిలో ఆధారాలతో%శా% ప్రజాధనం ఎలా దోపిడీకి పాల్పడ్డారో వివరిస్తామని చెబుతున్నారు. పేదల పేరుతో వారికి రూపాయి అయినా మంచి చేశారో లేదో కానీ%శా% వేలకోట్లు దిగమింగారన్నది మాత్రం స్పష్టమైందని జనసేన నేతలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వంలో అవినీతి పూర్తి స్థాయిలో వ్యవస్థీకృతం అయిపోయింది. ఎంత ఘోరం అంటే ఏ పథకం అయినా అరవై, డెబ్బై శాతం నిధులు %శా% పెద్దల ఖాతాల్లోకి వెళ్లిపోతున్నాయి. మిగిలిన నిధులతో పథకాలు అమలు చేస్తున్నారు. దీంతో లబ్దిదారులకు అందడం లేదు. ఈ ప్రభుత్వ అవినీతిపై లబ్దిదారులు, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. దీన్ని జనసేన బయటపెట్టే విషయాలు మరింత పెంచనున్నాయి.

## సోషల్ మీడియా ట్రెండింగ్లో సీఎం జగన్ ఫోటో..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 13: ఏపీలో అధికార పార్టీ వైసీపీ రెండో సారి అధికారంలోకి రావడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. పక్కా వ్యూహాలతో ముందుకు వెళ్తోంది. ఎక్కడ ఏ చాన్స్ వదలకుండా అన్నింటిపై ఫోకస్ పెట్టింది.గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్.. ఇప్పుడు మరో సారి అధికారం దక్కించుకోవాలని, పార్టీని పరుగులు పెట్టించాలని సోషల్ మీడియాపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. పార్టీ గురించి ప్రభుత్వం గురించి సానుకూలంగా సోషల్ మీడియా ద్వారా జనంలోకి తీసుకుపోవడం ద్వారా వైసీపీకి మరోసారి విజయాన్ని దక్కించుకోవడానికి పార్టీ ఈ ప్లాన్ వేసింది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇదిలా ఉండగా.. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు చేస్తున్నాయి. ఏపీలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ వైసీపీ శ్రేణులు సీఎం జగన్ ఫోటోను ట్రెండ్ చేస్తున్నారు.

'నవరత్నాలు, రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, బీసీలకు 50 శాతం ఎంపీ సీట్లు, 17 మెడికల్ కాలేజీలు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 30 లక్షల ఇళ్లపట్టాలు, సచివాలయాలు, రూ.1కే టిడ్కో ఇళ్లు సహా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరగాలంటే జగనే రావాలి' అని సీఎం జగన్ ఉన్న ఫొటోను వైసీపీ శ్రేణులు ట్రెండ్ చేస్తున్నాయి. ఇదిలా ఉండగా.. వైసీపీ సోషల్ మీడియాలో దూసుకుపోతోంది. వైసీపీ సోషల్ మీడియా సైన్యం ట్విటర్‌ను




ఊపేస్తోంది. పాలనలో వైయస్ జగన్ ప్రభుత్వం సాధించిన విజయాలు, ఆయన రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన సమాచారంతో ట్వీట్లను నెటిజెన్లు షేర్ చేస్తున్నారు. ఆ ట్వీట్లను పార్టీ కార్యకర్తలు షేర్ చేస్తున్నారు. ఈ ట్వీట్లకు దేశవ్యాప్తంగా భారీగా వ్యూస్ వస్తున్నాయి.

## ఏపీ రాజకీయాలపై ప్రకాష్ రాజ్ సంచలన వ్యాఖ్యలు.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 13: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లలో ఎవరు సీఎంగా ఉండాలి అని ఓ టీవీ డిబేట్‌లో అడిగిన ప్రశ్నకు ప్రకాశ్ రాజ్ కొత్త సమాధానాన్ని చెప్పారు. ఈ క్రమంలోనే జనసేన, బీజేపీ పొత్తులపైనా ప్రకాశ్ రాజ్ తనదైన శైలిలో స్పందించారు.

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాల గురించి, ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులపై.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ సర్కార్‌పైనా తన స్టైల్‌లో విమర్శలు గుప్పించారు. ఇక తెలుగు రాష్ట్రాల రాజకీయాలపైనా ఆయన స్పందించారు.

ఏపీ సీఎం పదవిపై ప్రకాశ్ రాజ్ కీలక వ్యాఖ్యలు

చిన్నారులలో ఉండే భయాలు, ఫోబియాలను పోగొట్టడం ఎలా? ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాలపై అడిగిన ప్రశ్నకు ప్రకాశ్ రాజ్ స్పందించారు. ఏపీకి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లలో ఎవరు ఉండాలి అని కోరుకుంటున్నారని అడిగిన ప్రశ్నకు ఆయన సరికొత్త సమాధానాన్ని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా ప్రభావవంతంగా ఉన్న వైసీపీ, టీడీపీ, జనసేన మూడు పార్టీలు బీజేపీ వెనకాల ఉన్నాయని తెలిపారు. బీజేపీ వెనకాల ఉన్న పార్టీల గురించి తాను మాట్లాడబోనని స్పష్టం చేశారు. ఇక బీజేపీ, జనసేన పొత్తుపైనా ప్రకాశ్ రాజ్ స్పందించారు.ప్రస్తుతం తాను, పవన్ కల్యాణ్ ఒక సినిమాలో నటిస్తున్నట్లు చెప్పిన ప్రకాశ్ రాజ్.. ఆ సినిమా



షూటింగ్‌లో భాగంగా రాజకీయాల గురించి పవన్ కల్యాణ్‌తో చర్చించినట్లు తెలిపారు. అయితే మతతత్వ పార్టీ అయిన బీజేపీతో ఎందుకు కలిశారు అని తాను అడిగిన ప్రశ్నకు పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారని చెప్పారు. తమ రెండు పార్టీల మధ్య పొత్తుకు కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయని పవన్ కల్యాణ్ చెప్పినట్లు ప్రకాశ్ రాజ్ వెల్లడించారు. అయితే సినిమాల్లో పవన్ కల్యాణ్ తనకు మంచి మిత్రుడని.. అయితే రాజకీయాల్లో బీజేపీతో పవన్ కల్యాణ్ ఉన్నంత కాలం తాను అతనికి ఓటు వేయనని ప్రకాశ్ రాజ్ స్పష్టం చేశారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ పైనా ప్రకాశ్ రాజ్ స్పందించారు. చంద్రబాబు నాయుడు గురించి ఎవరు ఎన్ని చెప్పినా ఆయన ఒక గొప్ప నాయకుడని పేర్కొన్నారు. అయితే చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిర్వహించిన నిరసన ప్రదర్శనలకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు అని అడిగిన ప్రశ్నకు కూడా ప్రకాశ్ రాజ్ సమాధానం ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై ఆందోళనలు చేయడం ఏంటని అన్నారు.

## జగన్ ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల హెచ్చరిక.




ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 13: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వానికి ఆరోగ్య నెట్‌వర్క్ ఆసుపత్రులు కీలకమైన హెచ్చరిక జారీ చేశాయి. బకాయిలు చెల్లించకపోతే ఈ నెల 27 నుంచి ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సేవలు నిలిపివేస్తామని హాస్పిటల్స్ తేల్చిచెప్పాయి.రూ.1000 కోట్ల బకాయిలు చెల్లించలేదని ఆసుపత్రులు పేర్కొన్నాయి.

ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆసుపత్రులు సోమవారం లేఖ రాశాయి.వివిధ సేవలకు చెల్లించే మొత్తాన్ని పెంచకపోవడం పట్ల హాస్పిటల్స్ అసంతృప్తిగా ఉన్నాయి. గతంలో పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని పేర్కొన్న ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల యాజమాన్యం చెబుతోంది. తమకు మొత్తం బకాయిలు చెల్లించకపోతే సేవలు నిలిపివేయడం మినహా మరో మార్గం లేదని లేఖలో యాజమాన్యాలు స్పష్టం చేశాయి.

# కమలం పార్టీలో కలకలం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 13:
ఏపీ బీజేపీలో విబేధాలు బయటపడ్డాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పనితీరును పలువురు నేతలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. పురందేశ్వరి రాష్ట్ర బీజేపీ కోసం కాకుండా టీడీపీ కోసం పనిచేస్తున్నారంటూ ఘాటు విమర్శలు సంధిస్తున్నారు. తాజాగా బీజేపీ నేత డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి పురందేశ్వరిపై విరుచుకుపడ్డారు. కమలం పార్టీలో ఉన్న టీడీపీ కోవర్టుగా ఆమెను అభివర్ణించారు.
రాష్ట్రంలో ఎంతో మంది బీజేపీ అధ్యక్షులతో కలిసి పనిచేశామని గుర్తు చేసిన ఏవీ సుబ్బారెడ్డి... పురందేశ్వరి లాంటి అధ్యక్షురాలను చూడలేదని మండిపడ్డారు. పురందేశ్వరి బీజేపీ కోసం పనిచేస్తున్నారో లేక టీడీపీ జెండాను మోస్తున్నారో బీజేపీ శ్రేణులకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి పార్టీ బలోపేతం కోసం ఒక్క కార్యక్రమం కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ఆమె సొంత ప్రయోజనాల కోసం బీజేపీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి.
పురందేశ్వరి పదవుల కోసం బీజేపీలో చేరారు తప్పితే నిజంగా ఆమెకు పార్టీపై ఎలాంటి ప్రేమ లేదన్న ఏవీ సుబ్బారెడ్డి... బీజేపీని త్వరలోనే టీడీపీకి తాకట్టు పెడతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీ పదవి ఇస్తుందని తెలిస్తే ఆ పార్టీలోకి పురందేశ్వరి జంప్ అయిపోతారని సుబ్బారెడ్డి అన్నారు. బీజేపీలో చేరాక ఇప్పటి వరకు ఆమె వల్ల ఒక్క ఓటు, లేదా ఒక్క సీటు అదనంగా రాలేదని గుర్తుచేసిన సుబ్బారెడ్డి, పార్టీ ఓట్లను టీడీపీకి మళ్లించి బంధుప్రీతిని చాటుకున్నారని మండిపడ్డారు. పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక పార్టీ కోసం పనిచేయడం మానేసి టీడీపీని కాపాడుకునే బాధ్యతను తన భుజంపై వేసుకున్నారు పురందేశ్వరంటూ ఏవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు. అవినీతి ఆరోపణలపై చంద్రబాబు అరెస్టయితే టీడీపీ కార్యకర్తలకంటే ముందు ఆమె ఖండించిన మాట వాస్తవం కాదా అని ఏవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు.
అవినీతి ఆరోపణలతో అరెస్టు అయిన చంద్రబాబును పురందేశ్వరి వెనుకేసుకురావటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించిన సుబ్బారెడ్డి.. టీడీపీ బలహీనపడుతున్న సమయంలో బీజేపీని ఏ రకంగా బలోపేతం చేయాలో ఆలోచన చేయడం మానేసి పురందేశ్వరి టీడీపీని ఎలా కాపాడుకోవాలో, అందుకోసం బీజేపీని ఎలా వాడుకోవాలో చర్చించడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఏపీలో ఇసుక స్కాం మద్యం స్కాం లాంటి అంశాలను తెరపైకి తీసుకొచ్చి కాసేపు హడావుడి చేసి తర్వాత సైలెంట్ అయిపోవడాన్ని పార్టీ కార్యకర్తల్లో అయోమయం నింపుతోందని అన్నారు. ఇసుక స్కామ్‌లో హడావుడి చేసి తర్వాత సైలెంట్ అవడంతో ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు పొందారా అన్న అనుమానంను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.
మద్యం స్కాము అంటూ ఆరోపణలు చేసిన పురందేశ్వరి ఆ తర్వాత ఆ అంశాన్ని ఎందుకు గాలికొదిలేశారని బీజేపీలో కొందరు చర్చించుకుంటున్నారు. అదే సమయంలో మద్యం కంపెనీలతో పురందేశ్వరి కుటుంబ సభ్యులు బేరాలాడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని బీజేపీ ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్నారు. ఏపీలో స్కాములు జరిగి ఉంటే వాటికి సంబంధించిన ఆధారాలను పురందేశ్వరి పార్టీలోని ఇతర నాయకులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇక జిల్లాలో కూడా బీజేపీ పోస్టులను అధ్యక్షురాలి హోదాలో అమ్ముకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 30శాతం పోస్టులు పురందేశ్వరి సామాజిక వర్గానికి చెందిన వారికే కట్టబెట్టడంతో బీజేపీ క్యాడర్‌లో ఒక్కింత అసంతృప్తి కనిపిస్తోంది. గత 30 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఆమె సొంత సామాజిక వర్గంవారిని కూడా పక్కనబెట్టి కొత్తవారిని తెరపైకి తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటని పలువురు బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో చాలామంది టీడీపీ నుంచి వచ్చినవారే కావడం విశేషం.
బీజేపీలో మునుపెన్నడూ కుల ప్రస్తావన లేదని పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టాకే ఇవన్నీ తెరపైకి వచ్చాయని..దీంతో పార్టీకి నష్టం కలుగుతోందని పలువురు సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు పురందేశ్వరి పదవే పరమావధిగా భావిస్తారని అందువల్లే అన్ని పార్టీలు మారారని బీజేపీ నేతలు చెబుతున్నారు. పదవులు కూడా దొడ్డిదారినే తెచ్చుకున్నారని గుర్తు చేస్తున్నారు.
బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీని బలోపేతం చేయాల్సింది పోయి పార్టీకి డ్యామేజ్ కలిగేలా వ్యవహరిస్తుండటంతో రాష్ట్రంలోని ఇతర నాయకులంతా కలిసి ఢిల్లీలోని హైకమాండ్‌కు ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం కార్యాచరణ రూపొందిస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి ఫీడ్‌బ్యాక్ తెప్పించుకుని ఆ తర్వాత ఢిల్లీకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పురందేశ్వరి హఠావో.. ఏపీ బీజేపీకో బచావో అనే నినాదాన్ని పార్టీలో బలంగా వినిపిస్తున్నారు.

# శ్రీశైలం వెళ్లేవారికి ముఖ్య గమనిక.

టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులో ఉండనున్నాయి.కార్తీక మాసంలోని శని, ఆది, సోమవారాల్లో భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తారు. రద్దీ ఎక్కువగా ఉంటే అమ్మవారి అంతరాలయంలో భక్తులు నిర్వహించుకునే కుంకుమార్చనను రద్దు చేసినట్లు వెల్లడించారు. శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజుల్లో సామూహిక, గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. సాధారణ రోజుల్లో కూడా సామూహిక, గర్భాలయ అభిషేకాలు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి.మంగళవారం నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పాతాళ గంగ వద్ద శౌచాలయాలు, స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులకు, పాతాళగంగ మెట్ల మార్గం తదితర చోట్ల అవసరమైన మరమ్మతు పనులు పూర్తి చేశారు. కార్తీక సోమవారాల్లో లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం, పుణ్య నదీ హారతి ఏర్పాట్లు, కార్తీక మాసంలో ఆకాశ దీపం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉదయం 10.30 గంటల నుంచే అన్నదానం ప్రారంభిస్తారు. సాయంత్రం 6.30 గంటల నుంచి భక్తులకు అల్పాహారం పంపిణీ చేస్తారు. క్యూ లైన్లలో ఉన్నవారికి బిస్కెట్లు, మంచినీరు, అల్పాహారం పంపిణ పంపిణీ చేస్తారు.

# జగన్‌ను కొట్టాలంటే అస్త్రమిదే.

ఎన్నికల సమీప కాలంలో తెలుగుదేశం, జనసేన కూటమిలో బీజేపీ చేరే అవకాశం ఉందని హరిరామ జోగయ్య అంచనా వేశారు.వైసీపీ రాక్షస పాలన అంతమొందించాలంటే టీడీపీ–జనసేన కూటమికి జనరంజకమైన ఉమ్మడి మేనిఫెస్టో ఎంతో అవసరమని ఆయన తెలిపారు. వైసీపీకి సంక్షేమ పథకాలను జనసేన కూటమి సంక్షేమ పథకాలతోనే తిప్పి కొట్టాలన్నారు. అన్ని వర్గాలకు చెందిన పేదలతో చర్చించి మేనిఫెస్టో ఖరారు చేసామన్నారు. 20 మందితో కమిటీని వేసి వారందరి అభిప్రాయాలతో తయారు చేసిన పీపుల్స్ మేనిఫెస్టో ముసాయిదాను జనసేన నేత నాదెండ్లల మనోహర్ కు అందజేసినట్లు ఆయన తెలిపారు.తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే సంక్షేమం పథకాలు ఆందాలని ఈ మ్యానిఫెస్టోలో ప్రతిపాదించినట్లు జోగయ్య తెలిపారు.కుటుంబ పోషణ నిమిత్తం ప్రతీ పేద కుటుంబానికి నెల నెలా రూ. 5 వేలు సహాయం ఇవ్వాలని సూచించారు. ప్రతీ ఆడపిల్లకు పెళ్ళి కానుకగా రూ. 3 లక్షలు అందివ్వాలని సూచించామన్నారు. రాష్ట్రంలో రూ. 75 వేల కోట్ల అంచనా గల 47 సంక్షేమ పథకాలతో పీపుల్స్ మేనిఫెస్టో బుక్ లెట్ విడుదల చేశారు. ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీఎం కావాలంటే టీడీపీతో కలిసి పోటీ చేయాలని కోరుతున్న హరిరామజోగయ్య... వీరికి మద్దతుగా ఇప్పుడు మ్యానిఫెస్టో తయారు చేయించి మరీ ఇచ్చారు. అయితే ఇప్పటికే ఉమ్మడి మ్యానిఫెస్టో కసరత్తులో ఉన్నటీడీపీ–జనసేన జోగయ్య ఇచ్చిన మ్యానిఫెస్టోలో ప్రతిపాదనలను ఏమేరకు తీసుకుంటుందన్నది చూడాల్సి ఉంది.


# వృద్ధ దంపతుల దోచుకోవాలనుకున్నారు.. బొమ్మ తుపాకులతో బెదిరించారు




తణుకు
చెక్క తుపాకీతో బెదిరించి దోచుకోవాలనుకున్నారు. కానీ వారి ప్రయత్నం ఫలించలేదు. ఆ ఇంటికి రక్షణగా వారు చేసుకున్న ఏర్పాట్లే దొంగతనం జరగకుండా కాపాడాయి. అంతేకాకుండా దొంగలను పట్టించడానికి అవి సహాయ పడ్డాయి. దీంతో దర్యాప్తు చేసిన పోలీసులు ఇంట్లో దొంగతనానికి యత్నించిన నలుగురు అంతర్రాష్ట్ర నిందుతులను అరెస్టు చేశారు. ప్రతి ఇంట్లో ప్రస్తుతం అలాంటి రక్షణ ఏర్పాట్లను చేసుకోవాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు. త్వరలో దొంగతనం నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై ప్రత్యేక క్యాంపెయిన్ చేపడతామని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరులో చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..తణుకు మండలం వేల్పూరు బాలాజీ నగర్ లో వృద్ధ దంపతులైన బండా బాబురావు అతని భార్య జీవిస్తున్నారు. ఈనెల 8వ తేదీన బాబురావు ఇంటి కాలింగ్ బెల్ మోగింది. దాంతో ఇంటికి ఎవరో వచ్చారు అనుకుని బాబురావు ఇంటి తలుపులు తెరిచాడు. ఇంటి బయట చేతిలో చెక్క తుపాకీ చాకుతో ముగ్గురు వ్యక్తులు బాబురావును బెదిరిస్తూ ఇంట్లోకి చొరబడడానికి ప్రయత్నించారు. అయితే ఆయన వారిని సమర్థవంతంగా అడ్డుకున్నాడు. ఆ సమయంలో జరిగిన పెనుగులాటలో బాబురావు చేతికి తమ వెంట తెచ్చుకున్న కత్తి తగిలి రక్తపు గాయమైంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన బాబురావు భార్య పెద్దగా కేకలు వేయడంతో వారి ప్రయత్నం ఫలించక అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న తణుకు రూరల్ పోస్టులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసు దర్యాప్తులో పోలీసులకు ఆ ఇంటి సీసీ ఫుటేజ్ ఎంతో కీలకంగా మారింది. తణుకు మండలం దువ్వలో ఓ ఫర్నిచర్ షాప్ ఉంది. షాపు యజమాని ఉత్తరప్రదేశ్ కు చెందిన వర్కర్లను తీసుకువచ్చి షాపులో మంచాలు, కుర్చీలు ఇతరత్రా సామాగ్రి వారితో తయారు చేయించి తన షాపులో అమ్ముతాడు. ఆ షాపులో పనిచేస్తున్న ఓ వ్యక్తి కొంతకాలం క్రితం బాబురావు ఇంట్లో ఫర్నిచర్ వర్క్ చేశాడు. అలాగే ఇటీవల అదే షాప్ లో పనిచేస్తున్న మరో వ్యక్తి కూడా ఫర్నిచర్ పాలిష్ పనుల నిమిత్తం బాబురావు ఇంటికి వెళ్ళాడు. అయితే వీరిద్దరూ ఇంట్లో ఇద్దరు వృద్ధులు మాత్రమే ఉంటున్నారని గమనించి, ఆ ఇంట్లో విలువైన వస్తువులు దొంగిలించాలని పథకం రచించారు. దొంగతనానికి తాము వస్తే గుర్తుపట్టేస్తారని భయంతో అదే షాపులో పనిచేస్తున్న తమ స్నేహితులైన మరో ముగ్గురిని దొంగతనం చేసినందుకు సిద్ధం చేశారు.వృద్ధ దంపతులను బెదిరించడానికి ఓ చెక్క తుపాకీ, ఇనుప చాకులు సిద్ధం చేసుకుని దొంగతనానికి ప్రయత్నించి విఫలమయ్యారు. అయితే పోలీసు విచారణలో ఆ ఇంటి సీసీ ఫుటేజ్ కీలకంగా మారింది.. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులను నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.. అంతేకాకుండా ఇంటికి రక్షణగా బాబురావు సోలార్ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయడంతో వీరి పథకం పారలేదు.ఉత్తరప్రదేశ్ కు చెందిన నిందితులైన మహమ్మద్ సాదిక్, ఉస్మాన్, షాహి ఆలం, మహమ్మద్ హర్షద్ నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా దోపిడీకి యత్నించిన వారిలో మరో మైనర్ దొంగ పరారీలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనానికి ఉపయోగించిన బొమ్మ తుపాకీ, రెండు చాకులు, ఓ తాడుని, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాక ప్రజలందరూ తమ ఇంటికి రక్షణగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తాడేపల్లిగూడెం డీఎస్పీ శరత్ రాజ్ కుమార్ సూచించారు.సీసీ కెమెరాలు ఇంటికి రక్షణగా పెట్టుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఇంటి నుంచి బయటకు వెళ్ళినప్పుడు, అలాగే కుటుంబంలో సహా ఏదైనా ఊరు వెళ్లిన సందర్భాల్లో తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఏం జరుగుతుందో సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించవచ్చని, త్వరలోనే సీసీ కెమెరాల వినియోగంపై ప్రజలకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తామని, ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ నిత్యవసర వస్తువు లాగా ఎంత అవసరమో అదే విధంగా ఇంటికి రక్షణగా సీసీ కెమెరాలు అంతే అవసరమని డి.ఎస్.పి తెలిపారు

# డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం..

-విగ్రహాన్ని కూల్చి, లోదుస్తులు వేసిన వైనం.



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి నవంబర్ 13:
రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగింది. విగ్రహాన్ని కూల్చివేయడంతోపాటు చెత్తలో పడేశారు. అక్కడితో వదిలేయకుండా విగ్రహంపై లోదుస్తులు వేసి మరీ దారుణంగా వ్యవహరించారు. ఈ ఘటన ఎక్కడో మారుమూల గ్రామంలో జరిగింది కాదు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నివాసానికి కూతవేటు దూరంలో ఈ ఘోరం జరిగింది. వివరాల్లోకి వెళ్తే తాడేపల్లి అంజిరెడ్డి కాలనీ సమీపంలోని చెత్తకుప్పలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కొద్దిరోజులుగా పడి ఉంది. గుర్తుతెలియని వ్యక్తులెవరో ఈ విగ్రహాన్ని ఇక్కడ పడేసినట్లు స్థానికులు చెప్తున్నారు. అయితే ఈ విగ్రహం గురించి నాయకులు కానీ అధికారులు కానీ స్పందించడం లేదని వాపోతున్నారు. చెత్తకుప్పల మధ్య అంబేద్కర్ విగ్రహం పడి ఉండటమే దారుణమంటే మరో అవమానకరమైన ఘటన చోటు చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహంపై లోదుస్తులు వేసి దారుణంగా అవమానించారు. ఇది గమనించిన స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని అంజిరెడ్డి కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వెంటనే ప్రభుత్వం , అధికారులు స్పందించి అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడినుండి తరలించాలని కోరుతున్నారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నేతలు కోరుతున్నారు.

# యానాం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం...

తూర్పు గోదావరి...అంబేడ్కర్ కోనసీమ జిల్లా...యానాం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం...పల్సర్ బైక్ పై వెళ్తున్న ముగ్గురు యువకులు ఇటుకల లోడు తో వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టి దుర్మరణం...వేగంగా వెనుక నుంచి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి..మృతులు తాళ్లరేవు మండలం రచ్చ వారి పేట కు చెందిన ఓలేటి శ్రీను (28)ఓలేటి రాజు(26)
ఎదుర్లంక గ్రామం రామాలయం పేట కు చెందినపాలేపు ప్రసాద్(24) అక్కడిక్కడే మృతి..తాళ్లరేవు రచ్చావారి పేటకు చెందిన రచ్చా శ్రీను కు తీవ్ర గాయాలు.. తీవ్ర గాయాలు పాలైన రచ్చ శ్రీనును ఆసుపత్రికి తరలించిన పోలీసులు...నలుగురు పెయింటింగ్ పనులు చేసుకుంటుండగా నలుగురు ఒకే బండిపై వెళ్తూ ట్రాక్టర్ ను ఢీకొట్టిన యువకులు....

# అస్తవ్యస్తంగా మారిన

# పాణ్యం టూ గోరుకల్లు రహదారి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 13: పాణ్యం నుండి గోరుకల్లుకు వెళ్ళాలంటే గర్భవతులు హాస్పిటల్ కు వెళ్ళకుండానే ప్రసవించేలా అస్తవ్యస్తంగా రహదారి తయారైందని సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు. అనంతరం రవిరాజ్ మాట్లాడుతూ పాణ్యం టూ గోరుకల్లు రహదారి అస్తవ్యస్తంగా తయారైందని అయినా నాయకులు అధికారులు తమకేమీ పట్టిపట్ట నట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు కాని అధికారులకు నాయకులకు ఇలాంటి సమస్యలు కనిపించడంలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి పథంలో ముందుకు దూసుక పోతున్నామని టంకాలు మోగించే నాయకులకు సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన లేకుండా పోయిందని వారు ఆరోపించారు ఇకనైనా పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రహదారిని వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.





## సీనియర్ పాత్రికేయులు రామకృష్ణకు ఘనంగా సన్మానం.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 13:

జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో సాహితీ ప్రవంతి అధ్వర్యంలో కవిగా, తెలుగు భాషాభివృద్ధికి కృషి, మానవీయ విలువలు కాపాడే వ్యక్తిగా గుర్తించి రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల, అధ్యక్షులు గుర్రాల రవికృష్ణ, అన్నం శ్రీనివాసరెడ్డి లు మహానంది ఈనాడు దినపత్రిక సీనియర్ పాత్రికేయులు గద్వాల రామకృష్ణుడు అన్నని సత్కరించి మొమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఘన సన్మానం పొంది, మెమొంటు అందుకున్న మా గురువుగారు సీనియర్ పాత్రికేయులు ఈనాడు రామకృష్ణుడు అన్న గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఇంకా ఇలాంటి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆకాంక్షిస్తున్నాను, రఫీ టీమీడియా రిపోర్టర్ మహానంది.



## ఈ నెల 26న తితిదే ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం.

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 13:

ఈ నెల 26, ఆదివారం సాయంత్రం 4-00 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ మరియు లలితా పీఠం సంయుక్త నిర్వహణలో కర్నూలు పాత పట్టణంలోని లలితా పీఠం ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మరియు కార్తిక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మరియు లలితా పీఠం పీఠాధిపతులు గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను లలితాపీఠం నందు ఆవిష్కరించారు. సామూహికంగా చేసే కార్యక్రమాలకు అత్యంత ప్రభావవంతమైన శక్తి ఉత్పన్నమై జాతితో పాటు జగతికి కూడా ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు తెల్లాకుల జ్ఞానేశ్వరమ్మ, అనంత అనిల్ కుమార్, దాసరి రామచంద్రారెడ్డి, ధార్మిక సంస్థల ప్రతినిధులు పూడూరు లక్ష్మీ రెడ్డి, కె.రామాంజనేయులు, తల్లం సురేశ్, నరసప్ప, బొగ్గుల శివారెడ్డి, తెళ్ళాకుల వేదవతి , రాధాకృష్ణ ఇంద్రావతమ్మ, బాలస్వామి, ఉమాదేవి, అర్చకులు విభూతి లోకేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాణ్యంలో అటకెక్కిన పారిశుద్యం.

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 13: పాణ్యం మేజర్ గ్రామ పంచాయతీ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా స్వచ్ఛ భారత్, క్లీన్ అండ్ గ్రీన్ లాంటి పతకాలను, ప్రతి రాష్ట్రం లోను,ప్రారంభించింది. కానీ మన గ్రామీణ ప్రాంతాలలో ఈ సేవలను అధికారులు ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యినట్లు పై ఫోటోలు తెలుపుతున్నాయి. చెత్త పన్ను వసూలు చేస్తున్నప్పుడు ఈ చెత్తను ఇలా వదిలేయటం ఏమిటీ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పల్లెటూరులు అభివృద్ధి వైపు దూసుకోపోతున్నాయి అని చెబుతున్నారు. ఇదేనా డెవోలోప్మెంట్ అంటే పంచాయతి భాషలో అనారోగ్య ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టుకుంటే కరెక్టుగా సరిపోతుంది. పేదవాడి బ్రతుకు ప్రష్ణార్తాకంగా మారిపోతున్న పట్టించుకోని ప్రభుత్వం, పంచాయతీ అధికారులు లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న పనులపై దృష్టి సారించటం లేదు.. పాణ్యం. స్థానిక అయ్యప్ప రెడ్డి కాలనీ నందు అపరిశుభ్రత తాండవం చేస్తుంది. ఇప్పటికే పలుమార్లు సంఘం నాయకులు అధికారుల దృష్టికి తీసుకోవెల్లిన ఫలితం శూన్యం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతకు దగ్గరగా వున్న పంచాయతీ సిబ్బంది అధికార బృందం. పర్యవేక్షణ కరువైంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ధనలక్ష్మి పూజలు.

ఆంధ్రప్రగతి మహానంది నవంబర్13:



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం ధనలక్ష్మి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దీపావళి పర్వదినం పురస్కరించుకుని ఆలయ కమిటీ, శ్రీ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు, భార్గవ్ ఆచార్యులుమంత్రోచ్ఛరణల మధ్య సాంప్రదాయ బద్ధంగా లక్ష్మీదేవికి హారతి పూజలు నిర్వ హించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## శ్రీ అమరేశ్వర స్వామికి అమావాస్య పూజలు.

(బి.ఎన్.కండ్రిగ) నవంబరు 13.

ఉగ్గుమూడి గ్రామస్తులు గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శ్రీ అన్నపూర్ణ సమేత అమరేశ్వర స్వామికి సోమవారం అమావాస్య పూజలను గ్రామస్తులు,భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అన్నపూర్ణ సమేత అమరేశ్వర స్వామి విగ్రహాలకు అభిషేకాలు చేసి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనగా భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడవులను సంరక్షించుకుందాం వన్య ప్రాణులను కాపాడుకుందాం.



ఆంధ్రప్రగతి రుద్రవరం నవంబర్13:

అడవులను సంరక్షించుకుందాం వన్య ప్రాణులను కాపాడుకుందాం అని నూతల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని టి లింగం దిన్నె గ్రామంలోఅడవుల సంరక్షణ, వన్యప్రాణుల ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ మరియు రుద్రవరం అటవీ క్షేత్రాధికారి బి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు వన చైతన్య ప్రచార రథం ద్వారా ప్రజలకు అడవులను కాపాడడం, వన్యప్రాణులను రక్షించడం మున్నగు విషయాలు తెలియజేసే కరపత్రాలను పంచడం జరిగినది. రైతులు పొలాల చుట్టూ ఉచ్చులు పెట్టడం గాని, కరెంటు తీగలు పెట్టడం గాని చేయవద్దని మరియు వన్యప్రాణులు గ్రామాలలోనికి వస్తే అటవీ అధికారులకు సమాచారం తెలియజేయాలని వాటికి హాని కలిగించవద్దని ,ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటి అటవీ శాతమును పెంచాలని ప్రజలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో నూతల బీట్ ఆఫీసర్ టీ , రామకృష్ణ, సురేంద్ర గౌడుకూప్ మేస్త్రి కిట్టు, చైతన్య రథం డ్రైవర్ పురుషోత్తం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రిమిసంహారకమందు తాగి కన్నవరం యువకుడు అభిషేక్ మృతి

నవంబర్ 13



తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కన్నవరం ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు అభిషేక్(20) క్రిమిసంహారకమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సత్యవేడు పట్టణం సదవాలమ్మ దేవాలయం సమీపంలో తెలుగు గంగ కాల్వ ప్రాంతంలో అభిషేక్ మృతదేహం ఆదివారం సాయంత్రం బయట పడ్డట్టు సమాచారం. నాగలాపురం మండలం బీర కుప్పం గ్రామంలో ఓ వివాహిత మహిళతో పరిచయం,వివాదాల నేపథ్యంలో మనస్థాపన గురైన కన్నవరం ఈశ్వరన్ కుమారుడు అభిషేక్ ఐదారు రోజులు క్రితమే ఆత్మహత్యకు పూనుకున్నట్టు మృతదేహం ఆనవాళ్లు బట్టి తెలుస్తున్నట్టు స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. అభిషేక మృతిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామన్నారు. పోలీస్ విచారణ అనంతరం సమాచారం పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది. మృతి చెందిన అభిషేక్ హీరో మోటారు కంపెనీలో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది.

## సుబ్రహ్మణ్యస్వామి వారికి మొక్కులు తీర్చుకున్న మంత్రి ఆర్కే రోజా సెల్వమణి దంపతులు

పుత్తూరు నవంబర్ 12

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా సెల్వమణి దంపతులు తిరుతని సుబ్రమణ్య స్వామి వారికి సోమవారం స్వామివారి ఆయుధమైన వెండి వేల్ ను సమర్పించి విశేష పూజలు నిర్వహించారు దీపావళి పండుగను పురస్కరించుకుని మొదట శ్రీ సుందర గణపతి స్వామి వారికి పూజలు చేసి నా అనంతరం సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారులు విశేష పూజలతో వేదమంత్రాలతో ఆశీర్వదించారు ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో ప్రజలందరికీ న్యాయం చేస్తున్న శత్రువులు అందరికీ కూడా జగన్మోహన్ రెడ్డి గారు జయించి ప్రజలకు అండగా నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు తిరుతని సుబ్రహ్మణ్యం స్వామి వారి దర్శనం అనంతరం సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు కాబోయే 2024 లో మళ్లీ ముఖ్యమంత్రిగా గెలవాలని జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో మంత్రిగా ఉన్నాను కాబట్టి ఈ అవకాశాన్నిచ్చిన భగవంతుడికి వెండితో చేసిన వేళాయిదాన్ని సమర్పించినట్లు తెలిపారు జగన్మోహన్ రెడ్డి గారి మీద తనపైన రాష్ట్ర ప్రజల మీద దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు దేవస్థానం అధికారులు మంత్రిగారి కుటుంబసభ్యులు సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు


## సారత్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం .

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 13:

సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ డిసెంబర్ హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నంద్యాల నగరంలో ఈనెల 19వ తారీకు ఉంటుంది. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ శివ స్వామి శ్రీ శ్రీనివాస్ మూర్తి శ్రీ పరహంస పరివాద్య కార్య పూజ శ్రీశ్రీశ్రీ శివ యోగేంద్ర సరస్వతి స్వామి వారు వస్తున్నారు ఉదయం శోభయాత్ర ధార్మిక సభ భజన బృందాలు భజన కార్యక్రమాలు ఉంటాయి. కావున నగరంలో జరిగే హిందూ సమ్మేల కార్యక్రమానికి భజన బృందం వారు





ధార్మిక సంస్థల ప్రతినిధులు ప్రతి హిందూ బంధువు ఈ కార్యక్రమాని విజయవంతం చేయాలని కోరడమైనది .రామకృష్ణ రెడ్డి విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి నంద్యాల నగర కన్వీనర్ శ్రీ చింతలపల్లి వాసు సత్యం రెడ్డి సహా కన్వీనర్ రవీంద్ర కుమార్ నంద్యాల జిల్లా ధర్మ ప్రచార కు శ్రీ డి శ్రీనివాసులు నంద్యాల జిల్లా అకౌంట్ ప్రముఖ శ్రీ బాల వీరయ్య నంద్యాల జిల్లా సహా కన్వీనర్ శ్రీ చంద్రశేఖర్ నంద్యాల సబ్ డివిజన్ ధర్మ ప్రచార కు రమేష్ తెలియజేశారు.



# ఆకుపచ్చ కోకలో టపాసులా పేలిన దిశా

దీపావళికి టపాసులు పేల్తాయో లేదో కానీ ఇక్కడ బాలీవుడ్ అందగత్తెలు చుంచుబుడ్డుల్లా మతాబుల్లా లైట్నింగ్ కాంతులతో వెలుగుతున్నారు. దీపావళికి టపాసులు పేల్తాయో లేదో కానీ ఇక్కడ బాలీవుడ్ అందగత్తెలు చుంచుబుడ్డుల్లా మతాబుల్లా లైట్నింగ్ కాంతులతో వెలుగుతున్నారు. పార్టీ ఎక్కడ ఉన్నా అక్కడ భామల సందడి మామూలుగా లేదు. అయితే పార్టీలో ఎందరు ఉన్నా కళ్లన్నీ దిశా పటానీ వైపే. ప్రముఖ సెలబ్రిటీ వేడుకల్లో దిశా సందడి మామూలుగా లేదు. బాలీవుడ్ లో అగ్ర కథానాయికలు, నటవారసురాళ్లు ఈ పార్టీల్లో సందడి చేస్తున్నా కానీ దిశా పాటానీ కనిపించిందంటే ఇక చూపులన్నీ అటువైపే తిరిగిపోతున్నాయ్ అంతగా ప్రత్యేకమైన లుక్ తో దిశా పటానీ కనిపిస్తోంది. ఇటీవల వరుసగా బాలీవుడ్ ప్రముఖుల దీవాళి బాష్ లో దిశా పటానీ తన ప్రత్యేకతను చాటుకుంది. ఇప్పుడు మరోసారి పార్టీలో పచ్చ చీరలో తళుక్కుమని మతులు చెడగొట్టింది. లేడీ డైనమిక్ నిర్మాత ఏక్తా కపూర్ వార్షిక దీపావళి పార్టీలో దిశా పటానీ మోడ్రన్ అప్సరలా కనిపించింది. అందంగా పూత పూసిన ఫారెస్ట్ గ్రీన్ చీర .. దానితో దిశా మార్క్ హాల్టర్ మైక్రో బ్లౌజ్ ఎంతో ఆకర్షణీయంగా కనిపించాయి. సాదా ఆకుపచ్చ చీర- బంగారు వర్ణం డిజైనర్ అంచుతో ఎంతో అందంగా కనిపించింది. దిశా రకరకాల భంగిమల్లో ఫోటోషూట్ కి ఫోజులిచ్చింది. ఇంతకుముందు మనీష్ మల్హోత్రా హోస్ట్ చేసిన దీపావళి పార్టీలో ఒక స్లింకీ కాంస్యం రంగు చీరను ధరించిన దిశా పటానీ డిజైనర్ సేకరణ నుండి సీక్విన్డ్ చీరలో తళుక్కుమంది.ఈ సంవత్సరం ప్రారంభంలో అంబానీ నివాసంలో గణేష్ చతుర్థి వేడుకల కోసం మైక్రో బ్లౌజ్‌తో ముదురు షాంపైన్ శాటిన్ చీరలో కనిపించి మైమరిపించింది. దిశా పటానీ పండుగ చీరలు ఈ సీజన్‌లో స్పెషల్ స్పార్క్ ని ఆవిష్కరించాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే... దిశా మరోసారి తన మాజీ టైగర్ ష్రాఫ్‌తో జతకట్టబోతున్నట్లు సమాచారం. దర్శకనిర్మాత జగన్ శక్తి తదుపరి చిత్రం హీరో నంబర్ 1 లో వీరిద్దరూ నటిస్తున్నారు. మొదట్లో సారా అలీ ఖాన్‌ను ఈ పాత్రకు ఎంపిక చేశారు. కానీ సారా స్థానంలో దిశా వచ్చి చేరింది. ఈ మార్పుపై దర్శకుడు జగన్ శక్తి స్పందిస్తూ “దిషా చాలా ఫిట్ ..యాక్షన్ చేయడానికి తగిన నటి. సారా కచ్చితంగా ఈ సినిమాలో భాగమే, కానీ దురదృష్టవశాత్తు కాల్షీట్లతో అడ్జస్ట్ కాలేకపోయాం అని తెలిపారు. హీరో నంబర్ 1లో ఇద్దరు హీరోయిన్లు నటించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో హృతిక్ రోషన్ కజిన్ పష్మీనా రోషన్ టైగర్ ప్రేమికురాలిగా నటించనుంది. ఈ ప్రాజెక్ట్ డేవిడ్ ధావన్ దర్శకత్వం వహించిన హీరోనం.1 కి సీక్వెల్ కాదని తెలిసింది. 1997లో గోవింద- నటించిన చిత్రానికి రీమేక్ లేదా సీక్వెల్ కాదు. ఈ చిత్రాన్ని జాకీ భగ్నాని ప్రొడక్షన్ హౌస్ నిర్మిస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి నటించిన యోధా విడుదలకు సిద్ధమవుతోంది



## 18 ఏళ్ల తర్వాత మిల్కీ బ్యూటీ హిట్...!

మిల్కీ బ్యూటీ తమన్నా 2005 సంవత్సరంలో సినీ రంగ ప్రవేశం చేసింది. హిందీ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఏడాదిలోనే తెలుగు సినిమా లో కూడా నటించింది. ఆ రెండు సినిమాలు నిరాశ పరిచాయి. మిల్కీ బ్యూటీ తమన్నా 2005 సంవత్సరంలో సినీ రంగ ప్రవేశం చేసింది. హిందీ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఏడాదిలోనే తెలుగు సినిమా లో కూడా నటించింది. ఆ రెండు సినిమాలు నిరాశ పరిచాయి. అయినా తమిళ్ లో ఆఫర్ దక్కింది. అక్కడ కూడా తమన్నాకి పెద్దగా కలిసి రాలేదు. కానీ 2007 లో హ్యాపీడేస్ సినిమా లో నటించి వెనక్కి తిరిగి చూసుకోకుండా హీరోయిన్ గా చేసింది.. ఇంకా చేస్తూనే ఉంది. ఈ 18 ఏళ్లలో హిందీ, తెలుగు, తమిళ్, కన్నడం మరియు మరాఠీ భాషల్లో నటించింది. కానీ సౌత్ లో మలయాళ సినిమాలో మాత్రం ఈమె నటించలేదు. కెరీర్ ముగింపు దశకు వచ్చింది..మలయాళ సినిమాలో తమన్నా ఇంకా నటించలేదు. దాంతో చాలా మంది ఆమె ఫిల్మోగ్రఫీ లో మలయాళ సినిమాలు ఉండవని భావించారు. కానీ ఎట్టకేలకు మలయాళ సినిమా లో తమన్నా నటించింది. దిలీప్ ప్రధాన పాత్రలో నటించిన మలయాళ చిత్రం 'బాంద్రా' లో తమన్నా హీరోయిన్ గా నటించింది. పెద్దగా అంచనాలు లేకుండా ఈ సినిమా మొన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అనూహ్యంగా ఈ సినిమాకు మలయాళి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. భారీ ఓపెనింగ్స్ కూడా ఈ సినిమాకు నమోదు అయినట్లు అక్కడి బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. సినీ రంగ ప్రవేశం చేసిన 18 ఏళ్ల తర్వాత మిల్కీ బ్యూటీ తమన్నా మలయాళ సినీ ఇండస్ట్రీ లో నటించింది. నటించిన ఒక్కగానొక్క సినిమా కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఆమె కి మరియు ఆమె ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవని చెప్పాలి. మిల్కీ బ్యూటీ తమన్నా హిందీతో పాటు అన్ని భాష ల్లో కూడా విజయాలను సొంతం చేసుకున్న ఘనత సాధించినట్లు అయిందని ఆమె అభిమానులు మాట్లాడుకుంటున్నారు. హీరోయిన్ గా తెలుగు మరియు హిందీ భాషల్లో బిజీగా లేని సమయంలో మలయాళంలో హిట్ పడటంతో అక్కడ ఓ అయిదు సంవత్సరాల పాటు తమన్నా కుమ్మేయడం ఖాయం అనిపిస్తుంది

## అత్తారింట్లో తొలి దీపావళి జరుపుకున్న లావణ్య త్రిపాఠి..



మెగా బ్రదర్ నాగబాబు ఇంట్లో దీపావళి వేడుకలు సందడిగా జరిగాయి. హైదరాబాద్‌లోని నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో నవదంపతులు వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లావణ్య అత్తారింట్లో తొలి పండుగను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. చీరకట్టులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలను వరుణ్ తేజ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేశాడు. 'అందరికీ దీపావళి శుభాకాంక్షలు' అనే ట్యాగ్‌తో వరుణ్ షేర్ చేసిన ఒక ఫొటోలో నూతన దంపతులు మెరిసిపోయారు. ఇద్దరూ చూడముచ్చటగా కనిపించారు.ఇక మరో ఫొటోలో నాగబాబు కుటుంబ సభ్యులు దీపావళి సందర్భంగా మెరిసిపోతూ కనిపించారు. వరుణ్ తేజ్ దంపతులతోపాటు నాగబాబు, ఆయన భార్య పద్మజ, కూతురు నిహారిక ఫొటోలో కనిపించారు. దీపావళి ప్రత్యేక దుస్తుల్లో కుటుంబ సభ్యులంతా సంతోషంగా కనిపించారు. కాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎలప్పుడూ ఇలాగే సంతోషంగా ఉండాలంటూ ఫ్యాన్స్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదిలావుండగా ఇటీవలే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ - హీరోయిన్ లావణ్య త్రిపాఠిల వివాహం జరిగింది. నవంబర్ 1 న ఇటలీలో పెళ్లి జరిగింది. అతిథుల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రిసెప్షన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# బ్లౌజ్ అందాల్లో క్యాథరీన్ బంతాట!



తాజాగా అమ్మడు దీపావళిని పురస్కరించుకుని హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా లెహంగా దుస్తుల్లో సెగలు పుట్టిస్తుంది. క్యాథరీన్ ట్రెసా ఇన్ స్టా సెన్సేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు డిజైనర్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తుంది. అల్ట్రామోడ్రన్ దుస్తుల్లో నాకెవ్వరు సాటి అనిపిస్తుంది. అమ్మడు తనని సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ చేసుకుంటుంది. బికినీ..స్విమ్ షూట్ వంటి వాటిలోనూ క్యాథరీన్ ప్రవేశించిందంటే? సలపరం పుట్టాల్సిందే. ఆ రేంజ్ లో అందాలతో దాడి చేస్తుంది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా టర్న్ తీసుకున్న నాటి నుంచి తనలో కొత్త యాంగిల్ ని మరింత హైలైట్ చేస్తుంది. తద్వారా ఇన్ స్టా ఫాలోవర్స్ ని భారీగా పెంచుకుంది. %ూాఎజవతీఅంవఎవత్-ూాశ్రీంశీ =ఝు౦% - వెయ్యి కోట్ల పోటీలో డైనోసార్ గర్జించేనా? తాజాగా అమ్మడు దీపావళిని పురస్కరించుకుని హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా లెహంగా దుస్తుల్లో సెగలు పుట్టిస్తుంది. బాటమ్ లో పువ్వుల డిజైన్ ధరించి టాప్ లో మ్యాచింగ్ బ్లౌజ్లో అందాల దాడి చేసింది. క్లీవేజ్ కి న్యూమీనింగ్ లా నిలిచింది. అమ్మడి మ్యాకప్ ..నుదిటిన పాపిడి బొట్టు... ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది కొత్తగా ప్రాజెక్ట్ చేస్తున్నాయి. వివిధ భంగిమల్లో సొగసరికి కెమెరాకి ఫోజులిచ్చింది. %ూాశ్రీంశీ =ఝు౦% - హాయ్ నాన్న.. సౌండ్ గట్టిగానే ఉంది! ఈ దీపావళి మీ కలల్ని నిజం చేస్తుందంటూ ఈ పిక్ ని షేర్ చేసింది. ప్రస్తుతం ఆ ఫోటోలు అంతర్జా లంలో వైరల్ గా మారాయి. క్యాథరీన్ అభిమానులు చూసి తనివి తీరుతున్నారు. తమదైన శైలిలో ఘాటైన కామెంట్లు విసురుతున్నారు. క్యాథరీన్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత మరో సినిమాతో కనిపించలేదు. హీరోయిన్ గా కెరీర్ ప్రారంభించిన భామ కొన్నాళ్ల పాటు బాగానే అలరించింది. అటుపై అవకాశాలు రాకపోవడంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా... ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. కొన్ని సినిమాలైతే చేసింది గానీ పూర్తి స్థాయిలో అక్కడా బిజీ కాలేదు. హీరోయిన్లు సైతం ఐటం భామలగా నటించడంతో క్యాథరీన్ లాంటి వాళ్లకు అది మైనస్ గానే ఉంది. లేదంటే క్యాథరీన్ కి మంచి అవకాశాలు వరించేవి.